# ఏపీపీఎస్సీ గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **మొత్తం ప్రశ్నలు: 150** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** ఎడిస్ ఈజిప్ట్ దోమ నుంచి వ్యాపించే 'జికా వైరస్' ఫ్లావివిరిడే కుటుంబానికి చెందింది. ఈ వైరస్‌ను ప్రపంచంలో మొదట ఎక్కడ గుర్తించారు?

1) పెరూ 2) చిలీ 3) ఉగాండా 4) బ్రెజిల్

**2.** 2016 ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్‌ను జర్మనీకి చెందిన ఏంజెలిక్ కెర్బర్ గెలుచుకుంది. సెరెనా విలియమ్స్‌ను ఓడించి తన కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను నెగ్గింది. అయితే ఈమెకు దక్కిన ప్రైజ్‌మనీ ఎంత?

1) రూ.17 కోట్లు 2) రూ.16 కోట్ల 35 లక్షలు

3) రూ.18 కోట్ల 18 లక్షలు 4) రూ.16 కోట్లు

**3.** ఇటీవల ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా ఎవరు నియమితులయ్యారు?

1) గద్దె అనురాధ 2) పంచుమర్తి అనురాధ

3) నన్నపనేని రాజకుమారి 4) ఆచంట సునీత

**4.** 2016, జనవరి 18న ఏ రాష్ట్రాన్ని భారతదేశ సేంద్రియ వ్యవసాయ రాష్ట్రంగా ప్రకటించారు?

1) కేరళ 2) సిక్కిం 3) గోవా 4) పంజాబ్

**5.** జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ముఫ్తీ మహ్మద్ సయీద్ 2016, జనవరి 7న దిల్లీలోని ఎయిమ్స్‌లో మరణించారు. ఆయనకు సంబంధించి కిందివాటిలో అసత్యమైంది ఏది?

1) జమ్మూకశ్మీర్‌కు మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు.

2) భారత మొదటి ముస్లిం హోంమంత్రిగా పనిచేశారు.

3) 1999లో పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీని స్థాపించారు.

4) ప్రస్తుతం ఆయన కుమార్తె జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు.

**6.** 2016, ఫిబ్రవరిలో పుణేలో జరిగిన రంజీ ట్రోఫీ విజేత ఎవరు?

1) నార్త్ జోన్ 2) సౌరాష్ట్ర

3) రెస్టాఫ్ ఇండియా 4) ఏదీకాదు

**7.** 2016, ఫిబ్రవరి 17న గురుత్వాకర్షణ తరంగాలను గుర్తించేందుకు భారత్‌లో నెలకొల్పే లిగో ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. అమెరికాలోని లిగో ప్రయోగశాల సహకారంతో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తారు. దీనికి రూ.1200 కోట్ల వ్యయం అవుతుందని అంచనా. అయితే లిగో అంటే ఏమిటి?

1) లైటింగ్ ఇంటర్ ఫెరోమీటర్ జియో అబ్జర్వేటర్

2) లేజర్ ఇంటర్ ఫిస్కల్ జియో అబ్జర్వేటరీ

3) లైటింగ్ ఇంటర్ ఫెరోమీటర్ గ్రావిటేషనల్ వేవ్ అబ్జర్వేటరీ

4) లేజర్ ఇంటర్ ఫెరోమీటర్ గ్రావిటేషనల్ వేవ్ అబ్జర్వేటరీ

**8.** 2016, ఫిబ్రవరి 16న పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన క్షిపణిని ఒడిశాలోని చాందీపూర్‌లో ఉన్న ITR నుంచి భారత్ విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి పేరేంటి?

1) పృథ్వీ – 1 2) పృథ్వీ – 2 3) అగ్ని – 1 4) అగ్ని – 2

**9.** ఇటీవల 2016, ఫిబ్రవరి 26న ప్రపంచ ఫుట్‌బాల్ సమాఖ్య FIFA కొత్త అధ్యక్షుడిగా గియానీ ఇన్‌ఫాన్‌టినో ఎన్నికయ్యారు. ఈయన ఏ దేశానికి చెందినవారు?

1) స్విట్జర్లాండ్ 2) ఇటలీ 3) జర్మనీ 4) అర్జెంటీనా

**10.** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రతిష్ఠాత్మకంగా క్రయోజెనిక్ ఇంజిన్ GSLV Mark – IIIని ఎప్పుడు ప్రవేశపెట్టింది?

1) ఫిబ్రవరి 20, 2016 2) ఫిబ్రవరి 19, 2016

3) ఫిబ్రవరి 17, 2016 4) ఫిబ్రవరి 15, 2016

**11.** విద్యుత్ సంక్షోభంలో భాగంగా కింది ఏ దేశంలో ఇంధన అత్యవసర పరిస్థితిని విధించారు?

1) పాకిస్థాన్ 2) నేపాల్ 3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక

**12.** ప్రధానమంత్రి ఆవాస్ యోజన 'గ్రామీణ్' పేరుతో గ్రామీణ గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేసేందుకు కేంద్ర మంత్రివర్గం 2016, మార్చి 23న ఆమోదం తెలిపింది. అయితే దీని గురించి కిందివాటిలో సరైంది?

ఎ) 2016 – 17 నుంచి 2018 – 19 వరకు ఉన్న మూడు ఆర్థిక సంవత్సరాలకు మాత్రమే ఈ పథకం పరిమితం.

బి) దిల్లీ, మైసూర్ మినహా దేశంలోని అన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తారు.

సి) సాధారణ ప్రాంతాల్లో ఒక్కో గృహానికి రూ.1.30 లక్షలు అందిస్తారు.

1) ఎ, బి 2) బి మాత్రమే 3) ఎ మాత్రమే 4) బి, సి

**13.** 720 మెగావాట్ల మంగదేచ్చు జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయానికి రూ.4,020 కోట్లకు కేంద్ర మంత్రివర్గం 2016, మార్చి 23న ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తిలో మిగులు విద్యుత్‌ను భారత్‌కు సరఫరా చేస్తారు. ఈ ప్రాజెక్టును ఏ దేశంలో నిర్మిస్తున్నారు?

1) భూటాన్ 2) నేపాల్ 3) మయన్మార్ 4) బంగ్లాదేశ్

**14.** మయన్మార్ కొత్త అధ్యక్షుడిగా టిన్ క్యాను ఆ దేశ పార్లమెంట్ 2016, మార్చి 15న ఎన్నుకుంది. దీనికి సంబంధించి కిందివాటిలో సరికానిది?

1) 1962 తర్వాత మయన్మార్‌లో తొలి పౌర అధ్యక్షుడు ఆయనే.

2) ఆయన నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసీ పార్టీ తరఫున పోటీ చేశారు.

3) ఈ ఎన్నికల్లో ఆంగ్ సాన్ సూకీ విదేశాంగ మంత్రిగా ఎన్నికయ్యారు.

4) ఆంగ్ సాన్ సూకీ అధ్యక్షురాలు కాలేకపోవడానికి కారణం ఆమె భర్త స్వీడన్ పౌరుడు కావడం.

**15.** యురోపియన్ యూనియన్ భారత్ 13వ శిఖరాగ్ర సదస్సు 2016, మార్చి 30న బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లో జరిగింది. అయితే కిందివాటిలో ఏది సరైంది?

1) ఈ సదస్సుకు భారత్ తరఫున ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు.

2) యూరోపియన్ యూనియన్ ప్రధాన కార్యాలయం బ్రస్సెల్స్‌లో ఉంది.

3) ప్రస్తుత యూరోపియన్ యూనియన్ అధ్యక్షుడు డోనాల్డ్ టస్క్.

4) పైవన్నీ సరైనవే

**16.** పాలను పాశ్చరైజేషన్ చేసే విధానంలో ఎన్ని డిగ్రీలకు పైగా వేడి చేస్తారు?

1) 70°C 2) 50°C 3) 100°C 4) 150°C

**17.** 104 సేవలను చంద్రన్న సంచార చికిత్సాలయంగా మార్చారు. వాహనాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 3 కి.మీ. కంటే ఎక్కువ దూరంలో ఉన్న గ్రామాల్లో నెలకు ఒక రోజు సంచరిస్తాయి. అయితే 104 సేవలను ఎప్పటి నుంచి ఇలా మార్చారు?

1) 2016, ఏప్రిల్ 14 2) 2016, ఏప్రిల్ 17 3) 2016, ఏప్రిల్ 20 4) 2016, ఏప్రిల్ 22

**18.** 2016, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 125వ జయంతి వేడుకలు జరిగాయి. UNOలో కూడా ఈ వేడుకలను నిర్వహించారు. అయితే కిందివాటిలో అంబేద్కర్ గురించి సత్యం కానిది?

1) ఆయన మొదటి కేంద్ర న్యాయశాఖా మంత్రిగా పనిచేశారు.

2) 1990లో ఆయనకు భారతరత్న లభించింది.

3) ఆయన 1953 డిసెంబరులో మరణించారు.

4) అంబేద్కర్ జన్మస్థలం మధ్యప్రదేశ్‌లోని 'మౌ' గ్రామం.

**19.** 2016, ఏప్రిల్‌లో భారత్ జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ రియో ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. ఇది సాధించిన తొలి భారత మహిళ ఈమే. అయితే చివరగా ఏ ఒలింపిక్స్‌లో భారత్ తరపున జిమ్నాస్ట్ విభాగంలో ప్రాతినిధ్యం వహించారు?

1) 1952 హెల్సింకి
2) 1956 మెల్‌బోర్న్
3) 1964 టోక్యో
4) 1972 మ్యూనిచ్

**20.** 2016, ఏప్రిల్‌లో అజ్లాన్ షా కప్‌ను ఆస్ట్రేలియా భారత్‌ను ఓడించి గెలుచుకుంది. ఈ కప్‌ను గెలవడం ఆస్ట్రేలియాకు ఇది తొమ్మిదోసారి. అయితే ఈ కప్ ఏ క్రీడకు సంబంధించింది?

1) క్రికెట్
2) హాకీ
3) ఫుట్‌బాల్
4) బాడ్మింటన్

**21.** ప్రపంచంలో తొలి 'రోబోట్ లాయర్ – ROSS'ను ఏ దేశానికి చెందిన కృత్రిమ మేధస్సు సంస్థ రూపొందించింది?

1) అమెరికా
2) కెనడా
3) న్యూజిలాండ్
4) ఫ్రాన్స్

**22.** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్ పదవికి శశాంక్ మనోహర్ 2016, మే 12న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీనికి సంబంధించి కిందివాటిలో సరికానిది?

1) శశాంక్ ఈ పదవిలో 2018, మే వరకు కొనసాగుతారు.

2) బీసీసీఐ తరపున ఐసీసీ స్వతంత్ర ఛైర్మన్ అయ్యారు.

3) 2015లో బీసీసీఐకి కూడా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

4) ఆయన ప్రముఖ న్యాయవాది.

**23.** దేశంలో తొలిసారిగా నగదు రహిత నిత్యావసర సరుకుల పంపిణీని 2016, మే 14న ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా జిల్లాలోని ఏ మండలంలో ప్రారంభించారు? (ప్రధానమంత్రి ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు)

1) బాపుల పాడు
2) అవనిగడ్డ
3) కలిదిండి
4) ముదినేపల్లి

**24.** భారతీయ శాస్త్రాల ప్రకారం కిందివాటిలో ఏ నదికి పుష్కర ఉత్సవాలు నిర్వహించరు?

1) నర్మద
2) తపతి
3) మహానది
4) ప్రాణహిత

**25.** 2016, మేలో జరిగిన సదస్సుల ఆధారంగా కిందివాటిని సరిగా జతపరచండి.

| సదస్సులు | దేశాలు |
|---|---|
| 1) గోశాలలపై జాతీయ సదస్సు | ఎ) టర్కీ |
| 2) అంతర్జాతీయ బౌద్ధ సమావేశం | బి) భారత్ |
| 3) ప్రపంచ మానవతా సదస్సు | సి) చైనా |
| 4) పర్యటక రంగం అభివృద్ధికి మొదటి ప్రపంచ సదస్సు | డి) నేపాల్ |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
3) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
4) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**26.** భారత కేంద్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ద్విచక్ర వాహనాల్లో సంపీడ్యం చెందించిన సహజ వాయువును నింపే కార్యక్రమం ఏ నగరంలో తొలిసారి ప్రారంభించింది?

1) న్యూదిల్లీ 2) ముంబయి 3) చెన్నై 4) హైదరాబాద్

**27.** అంతర్జాతీయ తోళ్ల పరిశ్రమను ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ ఏర్పాటు చేయడానికి 2016, జూన్ 8న కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది?

1) కొత్తపట్నం SEZ 2) శ్రీసిటీ SEZ 3) కాకినాడ SEZ 4) అమరావతి SEZ

**28.** రాష్ట్రాల ఆర్థిక స్థితిగతుల వివరాలను భారతీయ రిజర్వు బ్యాంకు జూన్ 28న విడుదల చేసింది. 2015 – 16 ఆర్థిక సంవత్సరానికి దేశంలో అత్యంత సంపన్న రాష్ట్రంగా మహారాష్ట్ర నిలిచింది. అయితే 2వ స్థానంలో ఉన్న రాష్ట్రం?

1) తమిళనాడు 2) ఉత్తర్‌ప్రదేశ్ 3) పంజాబ్ 4) గుజరాత్

**29.** పులులపై దేశవ్యాప్తంగా అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం 2016, జూన్‌లో 'టైగర్ ఎక్స్‌ప్రెస్' అనే రైలును ప్రారంభించింది? దీన్ని ఏ స్టేషన్ నుంచి ప్రారంభించారు?

1) హజ్రత్ నిజాముద్దీన్ 2) చెన్నై సెంట్రల్ 3) చెన్నై ఎగ్మూర్ 4) సఫ్దర్ జంగ్

**30.** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాట్స్‌మన్ క్రిస్ గేల్ జీవితం ఆధారంగా రాసిన పుస్తకం 'క్రిస్ గేల్ – సిక్స్ మిషిన్' 'I don't like Cricket ... I love It'ను 2016, జూన్ 3న విడుదల చేశారు. ఈ పుస్తకాన్ని ప్రచురించిన సంస్థ పేరు?

1) జమైకా పబ్లికేషన్స్ 2) రూపా పబ్లికేషన్స్

3) ఓరియంట్ లాస్మన్ హౌస్ 4) పెంగ్విన్ రాండమ్ హౌస్

**31.** ప్రపంచంలో తొలిసారిగా జికా వైరస్‌ను మానవుడిపై పరీక్షించిన దేశం?

1) కెనడా 2) అమెరికా 3) బ్రెజిల్ 4) కొలంబియా

**32.** 2016, జులైలో INS కర్ణను విశాఖపట్నంలో ప్రధాన నౌకాదళాధిపతి సునీల్ లాంబా ప్రారంభించారు. ఇంతకు INS కర్ణ అనేది-

1) ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్న అణు జలాంతర్గామి

2) ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్న యుద్ధనౌక

3) ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కమెండోలకు శిక్షణ

4) ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్న రవాణా నౌక

**33.** కిందివారిలో 2016, జులైలో నేపాల్ సుప్రీంకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైంది ఎవరు?

1) విర్జినియా రగ్గి 2) రాధికా మీనన్ 3) బొంబేలా దేవి 4) సుశీలా కర్కి

**34.** 2016, జులై 26న 14 ఏళ్ల కంటే తక్కువ వయసున్న బాలలను పనిలో పెట్టుకున్న వారికి 2 సంవత్సరాల జైలుశిక్ష విధించేలా తెచ్చిన బిల్లుకు పార్లమెంటు ఆమోదం తెలిపింది. అయితే జరిమానాను గరిష్ఠంగా ఎంతకు పెంచారు?

1) రూ.50,000 2) రూ.1,00,000 3) రూ.1,50,000 4) రూ.2,00,000

**35.** ప్రధాని నరేంద్ర మోదీ 2016, జులైలో దక్షిణాఫ్రికా పర్యటనలో భాగంగా ఏ రైల్వే స్టేషన్‌లో "The Birth Place of Satyagraha" అనే ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు?

1) పెంట్రిక్ 2) డర్బన్ 3) పీటర్ మారిట్జ్‌బర్గ్ 4) ప్రిటోరియా

**36.** బెంగాలీలో ప్రసారాల కోసం 2016, ఆగస్టు 23న భారత్ – బంగ్లాదేశ్ మధ్య 'ఆకాశవాణి' మైత్రి అనే కొత్త రేడియో ఛానెల్‌ను న్యూదిల్లీలో ప్రారంభించారు. దీన్ని ప్రారంభించింది ఎవరు?

1) ప్రధానమంత్రి 2) రాష్ట్రపతి

3) భారత ప్రసారశాఖా మంత్రి 4) కేంద్ర మానవ వనరుల శాఖా మంత్రి

**37.** 2016, ఆగస్టు 30న భారత్ – అమెరికా మధ్య LEMOA ఒప్పందం కుదిరింది. ఇంతకీ LEMOA అంటే?

1) Logistics Exchange Memorandom of Assignment

2) Labour Exchange Memorandom of Agreement

3) Logistics Exchange Mobile Agreement

4) Logistics Exchange Memorandom of Agreement

**38.** దేశంలోనే మొదటి డీఎన్ఏ సూచిక వ్యవస్థను 2016, ఆగస్టు 20న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడలో ప్రారంభించారు. అయితే ఈ వ్యవస్థను తయారుచేసిన సంస్థ పేరు?

1) రాపిడ్ హిట్ డీఎన్ఏ | 2) ఇంటిజెనిక్స్

3) ఇండెక్స్ సిస్టమ్ | 4) మేఘా డీఎన్ఏ సిస్టమ్

**39.** 'స్వచ్ఛ భారత్' కార్యక్రమంపై కామిక్ పుస్తకం ప్రత్యేక సంచికలను ప్రచురించి పంపిణీ చేసే విషయంలో కింది ఏ మంత్రిత్వ శాఖతో అమర్ చిత్ర కథ ప్రతినిధులు 2016 ఆగస్టు, 31న అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు? (32 పేజీల ఈ కామిక్ పుస్తకంలో పారిశుద్ధ్యం గురించి వివిధ రకాల కథలు ఉంటాయి.)

1) కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ | 2) కేంద్ర పర్యావరణ శాఖ

3) కేంద్ర మానవ వనరుల శాఖ | 4) కేంద్ర గ్రామీణ మంత్రిత్వ శాఖ

**40.** అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?

1) జులై 29 | 2) ఆగస్టు 29 | 3) సెప్టెంబరు 29 | 4) అక్టోబరు 29

**41.** 17వ అలీనోద్యమ సమావేశం (NAM) 2016, సెప్టెంబరు 17, 18 తేదీల్లో వెనెజులాలోని మార్గరీటా ఐలాండ్‌లో జరిగింది. "Peace, Sovereignty and Solidarity for Development" అనే ఇతివృత్తంగా ఇది జరిగింది. అయితే దీనికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) ఈ సదస్సుకు భారత్ నుంచి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు.

2) NAM అధ్యక్ష పదవి (2016 – 19) వెనెజులాకు దక్కింది.

3) NAM 1961లో బెల్‌గ్రేడ్‌లో ఏర్పాటైంది.

4) UNO తర్వాత అతిపెద్ద అంతర్జాతీయ సంస్థ అయిన దీనిలో 120 దేశాలకు సభ్యత్వం ఉంది.

**42.** 2016, సెప్టెంబరు 19న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు BEL కంపెనీకి శంకుస్థాపన చేశారు. దీనిలో నైట్ విజన్ గాగుల్స్ తయారు చేస్తారు. ఇంతకు ఈ బెల్‌ను కృష్ణాజిల్లా, పామర్రు సమీపంలో ఎక్కడ నిర్మిస్తున్నారు?

1) నిమ్మకూరు | 2) నెమ్మలూరు | 3) నిడుమోలు | 4) కూచిపూడి

**43.** 2016, సెప్టెంబరు 8న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన పుస్తకం "AB – The Autobiography" ఎవరికి సంబంధించింది?

1) రాజకీయ నాయకుడికి | 2) కళాకారుడికి

3) రచయితకు | 4) క్రీడాకారుడికి

**44.** 2016, సెప్టెంబరులో కిందివారిలో ఎవరు భారత్‌లో పర్యటించారు?

1) నేపాల్ ప్రధాని – బిద్యాదేవి బండారీ | 2) ఆఫ్ఘనిస్థాన్ అధ్యక్షుడు – అష్రఫ్ ఘనీ

3) ఈజిప్టు అధ్యక్షుడు – అబ్దెల్ ఫట్టల్ సిసీ | 4) అందరూ

**45.** పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని 9, 10 షెడ్యూళ్లలోని సంస్థల విభజనకు షీలా బేడీ కమిటీ ఏర్పాటైంది. 9వ షెడ్యూల్‌లోని సంస్థల సంఖ్య?

1) 123 | 2) 142 | 3) 89 | 4) 90

**46.** 'అద్భుత భారత్'కు ప్రచారకర్తగా ఎవరు వ్యవహరించనున్నట్లు కేంద్ర పర్యటక మంత్రిత్వ శాఖ ప్రకటించింది?

1) ఎం. వెంకయ్య నాయుడు
2) నరేంద్ర మోదీ
3) సురేష్ ప్రభు
4) ఉమాభారతి

**47.** అత్యంత వేగంతో అద్భుత అవగాహన సామర్థ్యంతో సాగే మానవరహిత నౌక సీ ఫ్లై – 01ను ఏ దేశం అభివృద్ధి చేసింది?

1) పాకిస్థాన్
2) రష్యా
3) జపాన్
4) చైనా

**48.** జాతీయ మహిళల ప్రీమియర్ చెస్ ఛాంపియన్ షిప్ టైటిల్ గెలుచుకున్న క్రీడాకారిణి ఎవరు?

1) పరిమళా దేవి
2) పద్మిని రౌత్
3) అపూర్వ
4) సమంతా గాష్

**49.** భారత్‌ను "Brother Country"గా ఆఫ్ఘనిస్థాన్ ఎప్పుడు ప్రకటించింది?

1) 2004
2) 2006
3) 2008
4) 2010

**50.** వస్తు సేవల పన్ను (GST) కౌన్సిల్ తొలి సమావేశం ఎప్పుడు జరిగింది?

1) 2016, సెప్టెంబరు 23
2) 2016, సెప్టెంబరు 24
3) 2016, సెప్టెంబరు 25
4) 2016, సెప్టెంబరు 26

**51.** బూటకపు ఎన్‌కౌంటర్లకు పాల్పడిన సందర్భంలో పోలీసు అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడితే వారికి ఉరిశిక్ష విధించవచ్చని ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు పేర్కొంది?

1) ప్రకాశ్ కదమ్ వర్సెస్ రాంప్రసాద్ గుప్తా
2) రతినామ్ వర్సెస్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
3) కేహార్‌సింగ్ వర్సెస్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
4) రామ్‌శరణ్ వర్సెస్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**52.** కిందివాటిలో ప్రాథమిక హక్కుకు సంబంధించి సరికానిది ఏది?

1) ఎ.కె. గోపాలన్ కేసు – సహజ న్యాయసూత్రాలు వర్తించవు.
2) మేనకాగాంధీ కేసు – సహజ న్యాయసూత్రాలు వర్తిస్తాయి.
3) ప్రివెన్‌టివ్ డిటెన్షన్ చట్టాలు – ఒక వ్యక్తిని ముందుగానే అరెస్టు చేయడం ద్వారా అతడిని నిరోధించడం.
4) ఐపీఎస్‌లోని సెక్షన్ 309 – ఆత్మహత్యా ప్రయత్నం శిక్షార్హమైంది.

**53.** రాష్ట్ర ప్రభుత్వాలు తమ కార్యనిర్వాహణాధికారాన్ని కేంద్ర కార్యనిర్వాహణాధికారానికి ఎలాంటి అవరోధం, ప్రమాదం ఏర్పడకుండా మాత్రమే వినియోగించుకోవాలని తెలియజేసే ఆర్టికల్ ఏది?

1) ఆర్టికల్ 256
2) ఆర్టికల్ 257
3) ఆర్టికల్ 258
4) ఆర్టికల్ 366

**54.** కిందివాటిలో సరికానిది ఏది?

1) కేంద్రం విధించి, వసూలుచేసి రాష్ట్రాలకు ఇచ్చే పన్ను – రైలుఛార్జీలపై విధించే పన్ను
2) ఒక అంశం అవశిష్టాధికారమా? కాదా? అని ధ్రువీకరించేది సుప్రీంకోర్టు
3) రెండో పరిపాలనా సంస్కరణల కమిషన్ అధ్యక్షులు – వీరప్ప మొయిలీ
4) శాంతిభద్రతలు – కేంద్ర జాబితాలో ఉంటాయి

**55.** 7వ షెడ్యూల్‌లోని అధికారాల విభజనకు సంబంధించి సరికానిది ఏది?

1) కేంద్రజాబితా ప్రారంభంలో ఉన్న అంశాలు – 97, ప్రస్తుతం 100.

2) ఉమ్మడి జాబితా ప్రారంభంలో ఉన్న అంశాలు – 47, ప్రస్తుతం వాటి సంఖ్య 52.

3) రాష్ట్ర జాబితా ప్రారంభంలో ఉన్న అంశాలు – 66, ప్రస్తుతం 63.

4) అవశిష్టాధికారాలు కేంద్రానికి చెందుతాయని ఆర్టికల్ 248 నిర్దేశిస్తుంది.

**56.** ప్రాథమిక హక్కులు ఎవరికి నేరుగా వర్తించవు?

1) భారత పౌరులకు

2) CBI

3) సైన్యంలో పనిచేసేవారికి

4) ACB

**57.** ఆదేశ సూత్రాలకు సంబంధించిన కేసుల్లో సుప్రీంకోర్టు తీర్పుల్లో కిందివాటిలో సరికానిది ఏది?

1) ఉమ్మడి పౌరచట్టాన్ని తీసుకుని రావాలి. ఈ తీర్పుగా అంటే కేవలం సలహాపూర్వకంగా పరిగణించాలి – సరళా ముద్గల్ కేసు

2) "93వ రాజ్యాంగ సవరణ ద్వారా OBCలకు విద్యాసంస్థల్లో ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించాలని వారికి సంరక్షణ కల్పిస్తూ రాజ్యాంగంలో చేర్చిన ఆర్టికల్ 15(5) సమర్థనీయమే" – అశోక్‌కుమార్ ఠాకూర్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా

3) భారతదేశంలో అన్నివర్గాల ఆమోదంతో మాత్రమే ప్రవేశపెట్టాలి – పన్నవరాల్ భన్నీలాల్ పాటిల్ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసు.

4) "బాంబే రాష్ట్ర ప్రభుత్వం మద్యపానాన్ని నిషేధిస్తూ చేసిన చట్టం సమర్థనీయం కాదు" – బలార్షా వర్సెస్ స్టేట్ ఆఫ్ బాంబే

**58.** నిర్దేశిక నియమాలకు సంబంధించిన రాజ్యాంగ నిబంధనల్లో కిందివాటిలో సరికానిది-

1) 41వ నిబంధన – వృద్ధులు, వికలాంగులు, నిరుద్యోగులకు జీవన భృతిని కల్పించాలి, పని హక్కును గుర్తించాలి.

2) ఆర్టికల్ 39(సి) – సంపద కొద్దిమంది వ్యక్తుల చేతిలో కేంద్రీకృతం కాకుండా చూడాలి.

3) ఆర్టికల్ 39(డి) – స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.

4) ఆర్టికల్ 43(బి) – పని గంటలు హేతుబద్ధంగా ఉండాలి.

**59.** 1980లో మినర్వామిల్స్ కేసులో సుప్రీంకోర్టు ఆదేశిక సూత్రాల విషయంలో చేసిన వ్యాఖ్యల్లో కిందివాటిలో సరికానిది ఏది?

1) ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు పరస్పరం విరుద్ధమైనవి

2) ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల మధ్య సంఘర్షణ మొదలైతే ప్రాథమిక హక్కులే ప్రాధాన్యం కలిగి ఉంటాయి.

3) ఆదేశిక సూత్రాలను అమలుపరిచే సందర్భంలో ఆర్టికల్ 39(బి), ఆర్టికల్ 39(సి)లను అమలుపరచడం కోసం చేసే చట్టాలకు మాత్రమే న్యాయసంరక్షణ ఉంటుంది.

4) ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక హక్కులు అనుబంధంగా ఉంటాయి.

**60.** ఆదేశిక సూత్రాల గురించి రాజ్యాంగంలో 4వ భాగంలో 36 – 51 నిబంధనలోనే కాకుండా, కింద పేర్కొన్నవాటిలో సరికానిది ఏది?

1) 16వ భాగం ఆర్టికల్ 335 ప్రకారం కేంద్ర, రాష్ట్ర పరిపాలనలో ఎస్సీ, ఎస్టీలకు సముచిత స్థానాన్ని కల్పించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలి.

2) 17వ భాగం ఆర్టికల్ 350(ఎ) ప్రకారం భాషాపరంగా అల్పసంఖ్యాక వర్గాలవారి పిల్లలకు ప్రాథమిక విద్యను మాతృభాషలో బోధించడానికి రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి.

3) 16వ భాగం ఆర్టికల్ 333 ప్రకారం ఆంగ్లో – ఇండియన్‌లకు రాష్ట్ర అసెంబ్లీలో సీట్లలో రిజర్వేషన్ కల్పించాలి.

4) 17వ భాగం ఆర్టికల్ 351 ప్రకారం రాజ్యభాష అయిన హిందీని అభివృద్ధి చేసి, దాని వ్యాప్తికి కేంద్రం తగిన చర్యలు చేపట్టాలి.

**61.** 1975లో భారత ప్రధాని ఇందిరాగాంధీ గురించి 'ఇండియన్ ఇందిర, ఇందిరన్ ఇండియా' అంటూ వ్యాఖ్యానించిన పార్లమెంట్ సభ్యుడెవరు?

1) ఎం.ఎ. మసాని 2) డి.కె బారువా 3) చతుర్వేది 4) కిషన్ రాథోడ్

**62.** కింది ప్రధానులు – వారి కాలంలో జరిగిన పరిణామాలకు సంబంధించి సరికానిది ఏది?

1) ఆఫ్రికా ఫండ్ ఏర్పాటు – రాజీవ్ గాంధీ

2) అవినీతికి వ్యతిరేకంగా 'జనమోర్చా' స్థాపన – వి.పి. సింగ్

3) నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి నాయకత్వం – వి.పి. సింగ్

4) దేశ్ బచావో – దేశ్ బనావో నినాదం – నరేంద్ర మోదీ

**63.** కింది ప్రధానుల్లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు పొందినవారు?

1) వాజ్‌పేయీ 2) పి.వి. నరసింహారావు 3) చంద్రశేఖర్ 4) మన్మోహన్‌సింగ్

**64.** ప్రభుత్వ పరిపాలనకు సంబంధించి కేంద్ర కేబినెట్ నుంచి ఏర్పడే రాజకీయ వ్యవహారాల కమిటీని కింది విధంగా పేర్కొంటారు?

1) సూపర్ కేబినెట్ 2) సమాంతర కేబినెట్ 3) కిచెన్ కేబినెట్ 4) షాడో కేబినెట్

**65.** కోర్టుల ఆధిపత్యం కిందివాటిలో దేనిలో స్పష్టంగా కనిపిస్తుంది?

1) అర్ధసమాఖ్య విధానం 2) సమాఖ్య విధానం 3) పెట్టుబడిదారీ విధానం 4) భూస్వామ్యవాదం

**66.** న్యాయమూర్తుల నియామకంలో రాష్ట్రపతి తప్పనిసరిగా కొలీజియాన్ని సంప్రదించాల్సిన అవసరం లేదని ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు పేర్కొంది?

1) ఎస్.పి. గుప్తా 2) సుప్రీంకోర్టు అడ్వకేట్స్ 3) స్టానిస్‌లాస్ 4) జాన్‌పాషా

**67.** రాష్ట్ర ఆగంతుక నిధి గురించి తెలిపే అధికరణ ఏది?

1) 266 2) 267 3) 202 4) 212

**68.** "Electoral College"లో ఖాళీలు ఉన్నప్పుడు రాష్ట్రపతి ఎన్నికను నిర్వహించవచ్చా? లేదా? అనే అంశంపై ఆర్టికల్ 143 ప్రకారం సుప్రీంకోర్టు న్యాయ సలహాను కోరిన రాష్ట్రపతి ఎవరు?

1) వి.వి. గిరి 2) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్

3) నీలం సంజీవరెడ్డి 4) జ్ఞానీ జైల్‌సింగ్

**69.** 1994లో ఎస్.ఆర్. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ ఆర్టికల్ – 356 ప్రకారం కర్ణాటకతోపాటు ఏ రాష్ట్రంలో విధించిన రాష్ట్రపతి పాలన చెల్లదని పేర్కొంది?

1) తమిళనాడు 2) నాగాలాండ్ 3) మేఘాలయ 4) గుజరాత్

**70.** ఏ సంవత్సరం తర్వాత చేర్చిన 9వ షెడ్యూల్‌లోని అంశాలు న్యాయసమీక్షకు గురి చేస్తాయని ఐ.ఆర్. కొల్హామ్–తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు పేర్కొంది?

1) 1973 2) 1986 3) 2007 4) 2009

**71.** స్థానిక సంస్థల్లో వివిధ హోదాల్లోని వ్యక్తులకు సంబంధించిన జీతాల్లో సరికానిది ఏది?

1) సర్పంచ్ జీతం రూ.6000

2) జిల్లా పరిషత్ ఛైర్మన్ జీతం రూ.40,000

3) మేయర్ జీతం రూ.25,000

4) మండల పరిషత్ అధ్యక్షులు జీతం రూ.6,000

www.eenadupratibha.net

**72.** కిందివాటిలో మండల పంచాయతీకి సంబంధించి సరికానిది -

1) మూడు అంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను సిఫార్సు చేసింది బలవంతరాయ్ మెహతా కమిటీ.

2) రెండంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను సిఫార్సు చేసింది అశోక్ మెహతా కమిటీ

3) మండల పరిషత్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

4) పైవన్నీ సరైనవే

**73.** మండల పరిషత్‌కు వివిధ రాష్ట్రాల్లో ఉన్న పేర్లతో జతపరచండి.

| | |
|---|---|
| 1) ఆంధ్రప్రదేశ్ | ఎ) ఆంచల్ కమిటీ |
| 2) మధ్యప్రదేశ్ | బి) మండల పరిషత్ |
| 3) ఉత్తర్‌ప్రదేశ్ | సి) జనపథ్ పంచాయతీ |
| 4) అరుణాచల్‌ప్రదేశ్ | డి) క్షేత్ర పంచాయతీ |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి  2) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ

3) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి  4) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి

**74.** గ్రామ పంచాయతీ తప్పకుండా నిర్వహించాల్సిన విధి ఏది?

ఎ) కంపోస్టు ఎరువుల తయారీ  బి) స్మశాన వాటికల ఏర్పాటు

సి) ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం  డి) జనన, మరణాల నమోదు

ఇ) గ్రామస్థాయికి ఆర్థిక వనరులను సమకూర్చడం  ఎఫ్) గ్రంథాలయాల ఏర్పాటు

1) ఎ, బి, సి, డి, ఎఫ్  2) బి, సి, డి, ఇ, ఎఫ్

3) ఎ, సి, డి, ఇ, ఎఫ్  4) ఎ, బి, సి, డి, ఇ

**75.** కిందివాటిలో గ్రామ పంచాయతీకి సంబంధించి సరైన వాక్యమేది?

1) సర్పంచ్, వార్డుమెంబరును పార్టీ గుర్తుతో ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకుంటారు.

2) 200 గ్రామ జనాభా ఉండే గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయవచ్చు.

3) గ్రామ పంచాయతీకి వార్షిక ఆదాయం రూ. 60 వేల కంటే ఎక్కువగా ఉంటే ఆ పంచాయతీని నోటిఫైడ్ పంచాయతీ అంటారు.

4) మైనర్ గ్రామపంచాయతీ వార్షిక ఆదాయం రూ. 60 వేల కంటే ఎక్కువగా ఉండాలి.

**76.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) జాన్ మథాయ్ కమిటీ సిఫార్సుల మేరకు 1950లో అంచనాల సంఘం ఏర్పడింది.

2) అంచనాల సంఘంలో రాజ్యసభ నుంచి 12 మంది, లోక్‌సభ నుంచి 18 మంది ఉంటారు.

3) అంచనాల సంఘం, ప్రభుత్వ ఖాతాల సంఘాలను 'పార్లమెంట్ కవలలు'గా పేర్కొంటారు.

4) అంచనాల సంఘానికి లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ అధ్యక్షత వహిస్తారు.

**77.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) కృష్ణమీనన్ కమిటీ సిఫార్సుల మేరకు 1964లో ప్రభుత్వరంగ సంస్థల కమిటీని నియమించారు.

2) ప్రభుత్వరంగ సంస్థల కమిటీలో రాజ్యసభ నుంచి 7 మంది, లోక్‌సభ నుంచి 15 మంది ప్రాతినిధ్యం వహిస్తారు.

3) ప్రైవేట్ అర్జీల బిల్లుల కమిటీలో 15 మంది సభ్యులుంటారు.

4) ప్రైవేట్ అర్జీల బిల్లుల కమిటీకి ప్రతిపక్ష సభ్యుడు ఛైర్మన్‌గా ఉంటారు.

**78.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) మొదటి లోక్‌సభకు ఎన్నికైన మహిళలు – 22 మంది

2) మినీ రాజ్యాంగంగా పేరొందిన 42వ రాజ్యాంగ సవరణ 5వ లోక్‌సభ కాలంలో జరిగింది.

3) 8వ లోక్‌సభలో బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది.

4) 6వ లోక్‌సభలో కేవలం 19 మంది మహిళా ఎంపీలు ఉన్నారు.

**79.** కింద పేర్కొన్న పార్లమెంటరీ కమిటీల్లో భిన్నమైన దాన్ని గుర్తించండి.

1) సాధారణ అవసరాల కమిటీ

2) సభ్యత్వ వ్యవహారాల కమిటీ

3) అంచనాల కమిటీ

4) మహిళా సాధికార కమిటీ

**80.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) 5వ లోక్‌సభ 1971లో తొలి మధ్యంతర ఎన్నికల ద్వారా ఏర్పడింది.

2) 7వ లోక్‌సభ 1980లో రెండో మధ్యంతర ఎన్నికల ద్వారా ఏర్పడింది.

3) 10వ లోక్‌సభ 1991లో మూడో మధ్యంతర ఎన్నికల ద్వారా ఏర్పడింది.

4) 12వ లోక్‌సభ 1999లో నాలుగో మధ్యంతర ఎన్నికల ద్వారా ఏర్పడింది.

**81.** రాష్ట్ర విధాన సభకు సంబంధించి కింది అంశాలను పరిశీలించండి.

ఎ) రాష్ట్ర విధాన పరిషత్ నిర్మాణం తెలిపే ఆర్టికల్ – 171

బి) రాష్ట్ర విధాన సభలో కనీసం 40 మంది సభ్యులుండాలి.

1) ఎ, బి సరైనవి
2) ఎ సరైంది, బి సరికాదు
3) ఎ, బి సరికావు
4) ఎ సరికాదు, బి సరైంది

**82.** కిందివాటిలో గవర్నరు అధికారాలకు సంబంధించి సరైంది-

ఎ) ప్రకరణ 333 ప్రకారం విధాన సభకు ఒక ఆంగ్లో ఇండియన్‌ను నామినేట్ చేస్తారు.

బి) విధాన పరిషత్‌కు $\frac{1}{6}$ వ వంతు సభ్యులను నామినేట్ చేయరు.

సి) శాసనసభ సమావేశాల్లో లేనప్పుడు ఆర్డినెన్స్ జారీ చేస్తారు.

1) ఎ, బి, సి సరైనవి
2) ఎ, బి, సి సరికానివి
3) ఎ, బి మాత్రమే సరైనవి
4) ఎ, సి మాత్రమే సరైనవి

**83.** ఏ అధికరణ ప్రకారం ముఖ్యమంత్రిని గవర్నరు నియమిస్తారు?

1) 164(1)
2) 174(1)
3) 163(2)
4) 178(3)

**84.** రాష్ట్ర మంత్రి మండలి నిర్మాణం-

ఎ) రాష్ట్రంలోని మొత్తం మంత్రుల సంఖ్య శాసన సభ్యుల సంఖ్యలో 15% మించరాదు.

బి) రాష్ట్రంలోని మొత్తం సభ్యుల సంఖ్య శాసనసభ్యుల సంఖ్యతో సమానం.

1) ఎ మాత్రమే సరైంది
2) ఎ, బి సరైనవి
3) బి మాత్రమే సరైంది
4) ఎ, బి సరైనవికావు



www.eenadupratibha.net

**85.** కిందివాటిలో 3వ షెడ్యూల్‌కు సంబంధించిన అంశమేది?

1) రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు రాజ్యసభలో సీట్ల కేటాయింపు

2) శాసనసభ్యుల ప్రమాణ స్వీకారం

3) రాజ్యాంగబద్ధ వ్యక్తుల జీతభత్యాలు

4) భారత సమాఖ్యలోని రాష్ట్రాలు, వాటి భౌగోళిక సరిహద్దులు

**86.** కిందివాటిలో ఏది సరైంది?

ఎ) ఏకకేంద్ర ప్రభుత్వాల్లో అధికారం మిళితమై ఉంటుంది.

బి) సమాఖ్య ప్రభుత్వాల్లో అధికార విభజన ఉంటుంది.

సి) ఏకకేంద్ర ప్రభుత్వాల్లో స్వతంత్ర న్యాయవ్యవస్థ ఉండొచ్చు.

డి) సమాఖ్య ప్రభుత్వాల్లో స్వతంత్ర న్యాయవ్యవస్థ ఉండొచ్చు, లేకపోవచ్చు.

1) ఎ, బి, డి　　2) బి, సి, డి　　3) ఎ, బి, సి　　4) పైవన్నీ

**87.** కిందివాటిలో ఏది సమాఖ్య లక్షణం కాదు?

ఎ) లిఖిత రాజ్యాంగం　　బి) అలిఖిత రాజ్యాంగం

సి) దృఢ రాజ్యాంగం　　డి) అదృఢ రాజ్యాంగం

1) ఎ, బి, డి　　2) బి, సి, డి　　3) బి, సి　　4) ఎ, బి

**88.** కిందివాటిలో ఏక కేంద్ర లక్షణంకానిది?

ఎ) రాజ్యాంగం లిఖితం కావచ్చు, కాకపోవచ్చు

బి) స్వతంత్ర న్యాయవ్యవస్థ ఉండొచ్చు, ఉండకపోవచ్చు.

సి) దృఢ రాజ్యాంగం ఉండొచ్చు, ఉండకపోవచ్చు

డి) రాజ్యాంగ ఔన్నత్యం ఉండొచ్చు, ఉండకపోవచ్చు.

1) ఎ, బి, సి　　2) బి, సి, డి　　3) ఎ, బి, సి, డి　　4) ఏదీకాదు

**89.** భారతదేశంలో కోర్ట్ ఆఫ్ రికార్డు అధికారాన్ని కలిగి ఉన్న కోర్టులు-

1) సుప్రీంకోర్టు　　2) హైకోర్టు　　3) జిల్లాకోర్టు　　4) సుప్రీంకోర్టు, హైకోర్టు

**90.** ఏ నిబంధన ప్రకారం సుప్రీంకోర్టు తను ఇంతకుముందు ఇచ్చిన తీర్పును తనకు తానే సమీక్షించుకుంటుంది?

1) 138　　2) 139　　3) 140　　4) 137

**91.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) ఆర్టికల్ 338 – నేషనల్ ఎస్సీ కమిషన్　　2) ఆర్టికల్ 338(A) – నేషనల్ ఎస్టీ కమిషన్

3) ఆర్టికల్ 339 – నేషనల్ మైనార్టీ కమిషన్　　4) ఆర్టికల్ 340 – నేషనల్ బీసీ కమిషన్

**92.** కిందివాటిలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలో లేని అంశాన్ని గుర్తించండి.

1) ఏడేళ్ల న్యాయవాది వృత్తి అనుభవం ఉన్న వ్యక్తులను పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆయా వర్గాల తరపున నియమించాలి.

2) డీఎస్పీ స్థాయి అధికారి విచారణ తర్వాత మాత్రమే కేసును నమోదు చేయాలి.

3) ఈ కేసులు ఎక్కువగా నమోదైన రాష్ట్రం తమిళనాడు.

4) ఈ వర్గాల వారి నివాస ప్రాంతాల్లో జంతు కళేబరాలను పడేయడం నేరం.

**93.** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టానికి సంబంధించి అమలుపరిచే బృందంలో సరికానిది ఏది?

1) జాతీయ స్థాయిలో ప్రధాని నాయకత్వంలో 18 మంది సభ్యుల మండలి

2) రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి నాయకత్వంలో 25 మంది సభ్యుల మండలి

3) జిల్లా స్థాయి ముఖ్యమంత్రి నాయకత్వంలో 16 మంది సభ్యుల మండలి

4) ప్రతి ఏడాది జనవరి 30లోగా నివేదికను పార్లమెంటుకు సమర్పించాలి.

**94.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) నేషనల్ కమిషన్ ఫర్ ఎస్సీ, ఎస్టీ లకు 65వ రాజ్యాంగ సవరణ ద్వారా 1990లో రాజ్యాంగ భద్రతను కల్పించారు.

2) ఇది 1992లో నేషనల్ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌గా ఏర్పడింది.

3) 1992లో ఏర్పడిన తొలి ఛైర్మన్ రామ్‌ధన్.

4) 1992లో ఏర్పడిన దీని తొలి వైస్ ఛైర్మన్ కుశాల్ సింగ్.

**95.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) జనతా ప్రభుత్వం 1978లో కేంద్ర హోంశాఖ తీర్మానంలో మొదటి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

2) జనతా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు అధ్యక్షులు బోళ పాశ్వాన్ శాస్త్రి.

3) మొదటి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను 1987లో నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ అండ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్‌గా మార్చారు.

4) జనతా ప్రభుత్వ సారథి ఎ.బి.వాజ్‌పేయీ.

**96.** కిందివారిలో ఎవరికి లోక్‌సభను రద్దు చేసే అధికారం ఉంటుంది?

1) ప్రధానమంత్రి
2) స్పీకర్
3) ఉప రాష్ట్రపతి
4) ప్రధాని సిఫార్సు మేరకు రాష్ట్రపతి

**97.** కింది అంశాల్లో సరైనదాన్ని గుర్తించండి.

1) కేంద్ర మంత్రి మండలి తీసుకునే పరిపాలనా సంబంధ అన్ని నిర్ణయాలను రాష్ట్రపతికి తప్పక తెలియజేయాలి.

2) రాష్ట్రపతి ఏ విషయంలోనైనా మంత్రి మండలి నిర్ణయాలపై సలహాలు, సూచనలు ఇవ్వొచ్చు.

3) పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి మాట్లాడవచ్చు, అధ్యక్షత వహించే హక్కు ఉంటుంది.

4) పైవన్నీ సరైనవే

**98.** రాజ్యసభ అధ్యక్షుడికి .....

1) ఓటువేసే హక్కు ఉండదు.

2) సమానంగా ఓట్లు వచ్చిన సందర్భంలో మాత్రమే ఓటు వేసే హక్కు ఉంటుంది.

3) ఇతర సభ్యుల మాదిరిగా ఓటుహక్కు ఉంటుంది.

4) సవరణ బిల్లుల సందర్భంలో మాత్రమే ఓటుహక్కు ఉంటుంది.

**99.** భారత రాజ్యాంగంలోని నిబంధన – 352 ప్రకారం అత్యవసర పరిస్థితికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) మంత్రిమండలికి లిఖిత పూర్వకమైన సలహా ఇచ్చిన మీదటే ప్రకటన చేయాల్సి ఉంటుంది.

2) దీన్ని ఏ న్యాయస్థానంలోనూ సవాలు చేయడానికి వీల్లేదు.

3) నిర్ణీత కాలవ్యవధిలో ఈ ప్రకటనను పార్లమెంటు ఆమోదించాలి.

4) లోక్‌సభ పదవీకాలాన్ని పొడిగించవచ్చు.

www.eenadupratibha.net

**100.** భారత రాజ్యాంగంలోని ఏ నిబంధన దేవనాగరి లిపిలో రాసిన హిందీని అధికార భాషగా పేర్కొంటుంది?

1) నిబంధన 343 2) నిబంధన 434 3) నిబంధన 108 4) నిబంధన 344

**101.** 'ప్లానింగ్ ద పూర్' గ్రంథ రచయిత ఎవరు?

1) పి.ఎస్. లోక్‌నాథ్ 2) జవహర్‌లాల్ నెహ్రూ 3) బి.ఎస్. మిన్హాస్ 4) నీలకంఠ నాథ్

**102.** 12వ పంచవర్ష ప్రణాళిక ముసాయిదా పత్రాన్ని ఎన్‌డీసీ ఎప్పుడు ఆమోదించింది?

1) 2011, అక్టోబరు 2 2) 2012, ఏప్రిల్ 1

3) 2013, జనవరి 1 4) 2012, డిసెంబరు 31

**103.** లక్ష్యాల సాధనకు ప్రభుత్వం మార్గదర్శకాలను మాత్రమే ఇచ్చే ప్రణాళికను సూచనాత్మక ప్రణాళిక అంటారు. అయితే సూచనాత్మక ప్రణాళికను అమలు చేసిన కాలం?

1) 1980 – 85 2) 1969 – 74 3) 1979 – 80 4) 1992 – 97

**104.** 12వ పంచవర్ష ప్రణాళికలో ఎక్కువ నిధులు ఏ అంశానికి కేటాయించారు?

1) పరిశ్రమలు 2) సాంఘిక సేవలు

3) సైన్స్ అండ్ టెక్నాలజీ 4) ప్రత్యేక ప్రాంతాల అభివృద్ధి

**105.** భారతదేశంలో ప్రణాళికా పద్ధతికి ప్రస్తుతం అపెక్స్ బాడీగా పనిచేసే సంస్థ ఏది?

1) ఆర్థిక సంఘం 2) జాతీయాభివృద్ధి మండలి

3) నీతి ఆయోగ్ 4) పార్లమెంటరీ పద్ధతుల సంఘం

**106.** పారిశ్రామిక శాఖా మంత్రి శ్యాంప్రసాద్ ముఖర్జీ ప్రవేశపెట్టిన పారిశ్రామిక తీర్మానం?

1) పారిశ్రామిక తీర్మానం – 1977 2) పారిశ్రామిక తీర్మానం – 1948

3) పారిశ్రామిక తీర్మానం – 1946 4) పారిశ్రామిక తీర్మానం – 1956

**107.** ఉమ్మడి భాగస్వామ్యానికి అధికంగా ప్రాధాన్యం ఇచ్చిన పారిశ్రామిక తీర్మానం?

1) పారిశ్రామిక తీర్మానం – 1948 2) పారిశ్రామిక తీర్మానం – 1956

3) పారిశ్రామిక తీర్మానం – 1973 4) పారిశ్రామిక తీర్మానం – 1977

**108.** కిందివాటిలో నవరత్న హోదా లేని కంపెనీ ఏది?

1) జెయిల్ 2) గెయిల్

3) భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ 4) ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్

**109.** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు దేశ జీడీపీలో ఎంత వాటా కలిగి ఉన్నాయి?

1) 37.5% 2) 26.4% 3) 12.46% 4) 18%

**110.** గ్రామీణ పారిశ్రామికవేత్తల ప్రోత్సాహక నవీకరణ పథకం – 2017 ముఖ్య ఉద్దేశం ఏమిటి?

ఎ) వ్యవసాయ ఆధారిత పరిశ్రమల్లో పారిశ్రామికతత్వం వేగవంతం చేయడం.

బి) పరిశ్రమల ఆధునికీకరణ.

సి) గ్రామీణులను అక్షరాస్యులను చేయడం.

డి) గ్రామీణ ప్రాంతాల్లో భారీ పరిశ్రమల ఏర్పాటు.

1) సి, డి 2) ఎ, బి 3) ఎ 4) ఎ, బి, సి, డి

www.eenadupratibha.net

**111.** ప్రపంచీకరణ దేశాలను అనుసంధానం చేయడం వల్ల-

1) ఉత్పత్తిదారుల మధ్య పోటీని తగ్గిస్తుంది.

2) ఉత్పత్తిదారుల మధ్య పోటీని పెంచుతుంది.

3) ఉత్పత్తిదారుల మధ్య పోటీలో తేడా ఉండదు.

4) వినియోగదారుల మధ్య పోటీ పెరుగుతుంది.

**112.** వాణిజ్య అవరోధాలకు ముఖ్య ఉదాహరణ-

1) సబ్సిడీలు తగ్గించడం 2) దిగుమతులపై పన్ను పెంచడం

3) ఎగుమతులపై పన్ను తగ్గించడం 4) అన్నీ

**113.** ఒక దేశం కంటే ఎక్కువ దేశాల్లో ఉత్పత్తులను నియంత్రించే సంస్థలను ఏమంటారు?

1) MNCs 2) LSUs 3) MUTs 4) IMRs

**114.** ప్రస్తుతం WTOలో 164 దేశాలు సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి. అయితే 164వ దేశంగా సభ్యత్వం పొందిన దేశం ఏది?

1) సోమాలియా 2) ఆఫ్ఘనిస్థాన్ 3) భూటాన్ 4) సిరియా

**115.** కిందివాటిలో విదేశీమారక ద్రవ్య నియంత్రణ చట్టానికి సంబంధించిన అంశం ఏది?

1) భారతీయులకు విదేశాల్లో స్థిరాస్తులు ఉండరాదు.

2) అనుమతి లేనిదే విదేశీ మారకద్రవ్యంతో లావాదేవీలు జరపరాదు.

3) ఒక వ్యక్తి విదేశాల్లో ఉన్నప్పుడు సంపాదించిన కరెన్సీ కలిగి ఉండొచ్చు.

4) పైవన్నీ

**116.** భారత దేశంలో భూసంస్కరణలు అమలుచేసిన మొదటి రాష్ట్రం ఏది?

1) కేరళ 2) పంజాబ్ 3) పశ్చిమ్ బంగా 4) కర్ణాటక

**117.** ఒక రైతు రెండు హెక్టార్ల పొలంలో 100 బస్తాలు సాగుచేస్తే అక్కడ ఉత్పాదకత ఎంత?

1) 100 బస్తాలు 2) 20 బస్తాలు 3) 50 బస్తాలు 4) ఏదీకాదు

**118.** 'కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్స్ వాటర్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్'ను ఎప్పుడు రూపొందించారు?

1) 1950 – 51 2) 1965 – 66 3) 1960 – 61 4) 1974 – 75

**119.** భారత వ్యవసాయ రంగంలో ఏ రకమైన రసాయనిక ఎరువుల వాడకం ఎక్కువగా ఉంది?

1) నైట్రోజన్ 2) ఫాస్ఫేట్

3) పొటాష్ 4) వేపపూత ఎరువులు

**120.** 11వ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయ రంగం సాధించిన వృద్ధిరేటు ఎంత?

1) 6.1% 2) 5.1% 3) 4.1% 4) 3.1%

**121.** ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రారంభంలో పట్టణ ప్రాంతాల్లో మాత్రమే మొదలుపెట్టారు. అయితే ఈ వ్యవస్థ గిరిజన ప్రాంతాలకు ఎప్పుడు విస్తరించింది?

1) 1970 2) 1975 3) 1985 4) 1996

**122.** భారతదేశంలో 1955 నాటి నిత్యావసర వస్తువుల చట్టానికి సవరణలు చేసిన సంవత్సరం-

1) 1965 2) 1981 3) 1958 4) 1961

www.eenadupratibha.net

**123.** భారత ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థను ఎప్పుడు ప్రారంభించింది?

1) 1992, జనవరి 2) 1997, ఏప్రిల్ 3) 2001, జూన్ 4) 2005, ఆగస్టు

**124.** కిందివాటిలో లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన అంశం ఏది?

ఎ) BPL వారికి కేంద్రం ఇష్యూ ధర కంటే తక్కువకు ఆహారధాన్యాలు అందించడం.

బి) APL వారికి కేంద్రం ఇష్యూ ధరను వసూలు చేస్తుంది.

సి) BPL వారికి కేంద్రం ఇష్యూ ధరకు ఆహారధాన్యాలు ఇవ్వాలి.

డి) APL వారికి కేంద్రం ఇష్యూ ధర కంటే తక్కువ ఆహారధాన్యాలు ఇవ్వాలి.

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి 4) ఎ, బి, సి, డి

**125.** లక్షిత ప్రజాపంపిణీ వ్యవస్థను మనదేశంలో ఎప్పుడు ప్రవేశపెట్టారు?

1) 1996, డిసెంబరు 2) 2011, జనవరి 3) 2000, మార్చి 4) 2013, ఏప్రిల్

**126.** భారత ప్రభుత్వ వ్యవసాయ ధరల విధానం లక్ష్యం ఏమిటి?

ఎ) వ్యవసాయంలో అధిక ఉత్పత్తిని సాధించడం.

బి) పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించడం.

సి) దేశంలో ద్రవ్యోల్బణ పరిస్థితులు నివారించడం.

డి) వ్యవసాయ, వినియోగదారుల ప్రయోజనాల మధ్య సమతూకం సాధించడం.

1) సి 2) బి, సి 3) ఎ, బి 4) ఎ, బి, సి, డి

**127.** వ్యవసాయ ఉత్పత్తుల సప్లయి పెరిగినప్పుడు ధరలు తగ్గుతాయి దాంతో రైతుకు నష్టం వస్తుంది. ఈ పరిస్థితిని నివారించడానికి, రైతుకు భరోసా కల్పించడానికి ప్రభుత్వం ప్రకటించిన ధరలను ఏమంటారు.?

1) కనిష్ఠ ధరలు 2) మద్దతు ధరలు 3) బఫర్ ధరలు 4) కనిష్ఠ, మద్దతు ధరలు

**128.** కిందివాటిలో సేకరణ ధరలకు సంబంధించి సరికానిది?

1) ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించేటప్పుడు రైతుకు చెల్లించే ధర.

2) మద్దతు ధరల కంటే ఎక్కువ ఉంటుంది.

3) మార్కెటింగ్ ధరల కంటే తక్కువ ఉంటుంది.

4) మద్దతు, సేకరణ ధరలు రెండూ సమానంగా ఉంటాయి.

**129.** దేశం మొత్తం మీద వ్యవసాయదారులు విక్రయించిన మిగులులో 75% ఏ ధరలకు విక్రయిస్తున్నారు.?

1) మార్కెట్ ధరలు 2) కనీస మద్దతు ధరలు 3) సేకరణ ధరలు 4) కనీస మద్దతు ధరలు, సేకరణ ధరలు

**130.** కేంద్ర ప్రభుత్వం ఆహారధాన్యాల వర్తకం ఏ కమిటీ సిఫార్సుల మేరకు చేపట్టింది?

1) ఫోర్డ్ ఫౌండేషన్ 2) స్వామినాథన్ 3) అశోక్ మోహతా 4) జయరామన్

**131.** గ్రామీణ జనాభాలో స్త్రీ, పురుష నిష్పత్తి ఎంత?

1) 943 : 1000 2) 929 : 1000 3) 930 : 1000 4) 949 : 1000

**132.** అత్యల్ప స్త్రీ-పురుష నిష్పత్తి ఉన్న కేంద్ర పాలిత ప్రాంతం-

1) డామన్, దీవ్ (డయ్యూ) 2) లక్షద్వీప్ 3) చండీగఢ్ 4) మిజోరాం

**133.** 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలోని మొత్తం ఎస్సీ జనాభా ఎంత శాతం?

1) 8% 2) 18% 3) 16.6% 4) 21%

**134.** భారతదేశంలో షెడ్యూల్డ్ తెగల జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం?

1) మధ్యప్రదేశ్ 2) ఒడిశా 3) చత్తీస్‌గఢ్ 4) మహారాష్ట్ర

**135.** భారతదేశంలో అత్యల్ప ఎస్టీ జనాభా ఉన్న రాష్ట్రం ఏది?

1) ఉత్తర్‌ప్రదేశ్ 2) తమిళనాడు 3) బిహార్ 4) ఉత్తరాఖండ్

**136.** బ్రిటిష్ కాలంలో కుటీర పరిశ్రమలు క్షీణించడానికి కారణమేంటి?

ఎ) స్వేచ్ఛా వ్యాపార విధానం

బి) రక్షిత వ్యాపార విధానం

సి) మారిన ప్రజల అభిరుచులు

డి) ప్రదర్శనా ప్రభావం

1) సి, ఎ 2) బి, డి 3) సి, ఎ, డి 4) సి, బి, డి

**137.** లార్డ్ కారన్ వాలీస్ జమిందారీ విధానం ప్రవేశపెట్టక ముందు ఏ విధానమైన భూమి శిస్తు పద్ధతి అమల్లో ఉండేది?

1) వేలం పద్ధతి 2) మహల్వారీ పద్ధతి 3) జాగీర్దారీ పద్ధతి 4) ఈనాందారీ పద్ధతి

**138.** బెంగాల్‌లో తీవ్ర క్షామం సంభవించిన సంవత్సరం-

1) 1921 2) 1936 3) 1943 4) 1911

**139.** బ్రిటిషర్లు భారత ఆర్థిక వ్యవస్థను నియంత్రించడం వల్ల ఏర్పడిన పరిణామాలు ఏవి?

ఎ) ఆహర పంటల స్థానంలో వాణిజ్య పంటల సాగు

బి) వ్యవసాయరంగంపై ఆధారపడే వారి సంఖ్య పెరుగుదల

సి) చేతి వృత్తులు క్షీణించడం

డి) విదేశీ వస్తు వినియోగం అధికమవడం

1) డి మాత్రమే 2) ఎ, డి 3) సి, డి 4) సి, ఎ, డి, బి

**140.** వెనుకబడిన దేశాల్లో నిరుద్యోగితకు ముఖ్య కారణమేంటి?

1) సార్థక డిమాండు లోపం 2) మూలధనం కొరత

3) శారీరక శ్రమ కొరత 4) సహజవనరుల అధిక వినియోగం

**141.** తలసరి ఆదాయం ఆధారంగా కింది దేశాలను ఆరోహణా క్రమంలో అమర్చండి.

ఎ) అమెరికా బి) బ్రిటన్ సి) జపాన్ డి) భారత్

1) డి, సి, బి, ఎ 2) డి, బి, సి, ఎ 3) ఎ, బి, సి, డి 4) ఎ, సి, బి, డి

**142.** కిందివాటిలో మూలధన – ఉత్పత్తి నిష్పత్తిని నిర్ణయించని అంశం ఏది?

1) వనరుల లభ్యత 2) సాంకేతిక పరిజ్ఞానం

3) ఉత్పత్తి సామర్థ్యం 4) పట్టణీకరణ

**143.** భారతదేశంలో సేవారంగంలో పనిచేసే శ్రామికులు 2002 కంటే 2014 నాటికి ఎంత అధికం?

1) 0.9% 2) 0.5% 3) 0.6% 4) 0.2%

**144.** ద్రవ్యత్వ వలయం వద్ద వడ్డీరేటు-

1) ఎక్కువ 2) తక్కువ 3) స్థిరం 4) సాధారణం

**145.** అటల్ పెన్షన్ యోజనకు వర్తించే వయో పరిమితి?

1) 18 – 40 ఏళ్లు 2) 15 – 40 ఏళ్లు 3) 16 – 40 ఏళ్లు 4) 21 – 55 ఏళ్లు

**146.** దేశంలో ఉపాధి హామీ పథకాన్ని ఏ రాష్ట్రం ప్రారంభించింది?

1) ఉత్తర్‌ప్రదేశ్ 2) రాజస్థాన్ 3) మహారాష్ట్ర 4) మధ్యప్రదేశ్

**147.** ఎల్‌ఐసీని ఏ ప్రణాళికా కాలంలో జాతీయం చేశారు?

1) 1వ 2) 2వ 3) 3వ 4) 4వ

**148.** 'ఇండియన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్'ను ఏ ప్రణాళికా కాలంలో ఏర్పాటు చేశారు?

1) 2వ 2) 4వ 3) ప్రణాళికా విరామంలో 4) 5వ

**149.** Commission for Agriculture Cost and Prices (CACP)ను ఎప్పుడు చేశారు.?

1) 1948 2) 1964 3) 1965 4) 1985

**150.** ఏ కమిటీ సిఫార్సుల మేరకు 2015, అక్టోబరు 1 నుంచి లెవి (Levi) విధానాన్ని తొలగించారు?

1) శాంత కుమార్ కమిటీ 2) ప్రొ. ఝా కమిటీ

3) అశోక్ మెహతా కమిటీ 4) స్వామినాథన్ కమిటీ

## సమాధానాలు

1-3; 2-2; 3-3; 4-2; 5-1; 6-4; 7-4; 8-2; 9-1; 10-1; 11-2; 12-3; 13-1; 14-4; 15-4; 16-1; 17-3; 18-3; 19-3; 20-2; 21-1; 22-2; 23-1; 24-3; 25-4; 26-1; 27-1; 28-1; 29-4; 30-4; 31-1; 32-3; 33-4; 34-1; 35-3; 36-2; 37-4; 38-2; 39-1; 40-1; 41-1; 42-2; 43-4; 44-4; 45-3; 46-2; 47-4; 48-2; 49-3; 50-1; 51-1; 52-3; 53-2; 54-4; 55-3; 56-3; 57-4; 58-4; 59-1; 60-3; 61-2; 62-4; 63-2; 64-1; 65-2; 66-1; 67-2; 68-1; 69-2; 70-1; 71-1; 72-3; 73-2; 74-4; 75-3; 76-2; 77-4; 78-3; 79-3; 80-4; 81-1; 82-4; 83-1; 84-1; 85-2; 86-3; 87-4; 88-4; 89-4; 90-4; 91-3; 92-3; 93-4; 94-4; 95-4; 96-4; 97-4; 98-2; 99-2; 100-1; 101-3; 102-1; 103-4; 104-2; 105-3; 106-2; 107-3; 108-3; 109-1; 110-2; 111-2; 112-2; 113-1; 114-2; 115-4; 116-1; 117-2; 118-4; 119-1; 120-3; 121-3; 122-2; 123-1; 124-3; 125-1; 126-4; 127-4; 128-4; 129-1; 130-3; 131-1; 132-1; 133-3; 134-1; 135-1; 136-3; 137-1; 138-3; 139-4; 140-2; 141-1; 142-4; 143-1; 144-2; 145-1; 146-3; 147-2; 148-3; 149-4; 150-1.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీ ప్రజ్ఞా అకాడెమీకి చెందిన నిపుణులు రూపొందించారు.)**

www.eenadupratibha.net